
వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న వొడితెల ప్రణవ్‌బాబు, తదితరులు


ఇల్లందకుంటలో....

# వైఎస్సార్ పథకాలు దేశానికి దిక్సూచి

హుజూరాబాద్: కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ చేసిన ప్రతి పని, పథకం దేశానికి దిక్సూచిలా మారాయని అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివక్ష లేకుండా అన్ని ప్రాంతాలను గొప్పగా అభివృద్ధి చేసిన స్ఫూర్తి ప్రదాత వైఎస్సార్ అని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ నాయకుడు ప్రవేశపెట్టలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇప్పటికీ ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని, ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యం చేరువ చేశారని పేర్కొన్నారు. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావిస్తూ చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవించిన మహానుభావుడు వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందమల్ల బాబు, దుబాసి బాబు, బత్తిని రవీందర్ గౌడ్(బీఆర్‌గౌడ్), ముక్క రమేష్, జంగ అనిల్‌కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, కొండ్ర నాగరాజు, రాజేష్, కొండ్ర వినయ్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మానకొండూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గసిగంటి సంపత్ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు వైఎస్సార్ చేసిన సేవలనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీసీసెల్ ప్రధాన కార్యదర్శి వరహాలాచారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్, ఎం.సాగర్, మహమ్మద్ సిరాజొద్దీన్, బాలయ్య, రాజు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు


హుజూరాబాద్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మానకొండూర్‌లో...


మానకొండూర్‌రూరల్: మానకొండూర్ నుంచి వేగురుపల్లి వైపు వెళ్లే రోడ్డు మార్గంలోని వెల్దిగ్రామ సమీపంలో లోలెవల్ బ్రిడ్జి భారీ వర్షాలకు ఓ వైపు కుంగిపోయింది. వాహనదారులు, ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి భయపడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి

రాజశేఖర్, ఏఈ ఆర్అండ్‌బీశాఖ సెల్ నం.: 9440818867

**వాట్సప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

## ఎస్సీ సబ్‌ప్లాన్ పనులకు ప్రణాళిక సిద్ధం చేయండి


ఆఫీసర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో ఎస్సీకాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన రూ.పది కోట్లతో పనులు చేపట్టాలన్నారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక రూపొందించిందన్నారు. నిధులను పూర్తి స్థాయిలో వెచ్చించి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి చిత్తశుద్ధితో పని చేయాలని అధికారులను కోరారు. పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీర్లు రవిప్రసాద్, మంజుభార్గవి, ఏఈలు సురేందర్ రెడ్డి, వెంకన్న, మల్లేశం, జ్యోతి, సమ్మయ్య , అజహర్ పాల్గొన్నారు.

గన్నేరువరం: గ్రామాల్లో డ్రైనేజీల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించొద్దని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. గునుకులకొండాపూర్‌లోని దళితకాలనీ ఇళ్లలోకి వరదనీరు చేరవడంతో ప్రజలు ఇబ్బందిపడగా ఎమ్మెల్యే కాలనీలో పర్యటించారు. చీమలకుంటపల్లె, తుమ్మవానిపల్లెలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. సీసీరోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీశాఖ అధికారులకు సూచించారు. కోతకు గురైన గునుకులకొండాపూర్-గుండ్లపల్లి ప్రధాన రహదారిని పరిశీలించారు. వెంట యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, డైరెక్టర్ కనుకయ్యగౌడ్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

హుజూరాబాద్: ప్రశాంత వాతావరణంలో గణేశ్ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ సూచించారు. డివిజన్ స్థాయిలోని అన్నిశాఖల అధికారులతో హుజూరాబాద్ సిటీ సెంట్రల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉత్సవాలు ముగిసేవరకు మండపాల వద్ద నిర్వాహకులు కాపలా ఉండాలని, సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దని, సమస్యలుంటే పోలీస్ అధికారులను సంప్రదించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు అధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

### రూ.4.59 లక్షలపై షోకాజ్ నోటీసులు


రికార్డు పరిశీలిస్తున్న డీఆర్డీవో శ్రీధర్

గన్నేరువరం: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 2023, ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు గ్రామాల్లో చేపట్టిన పనులపై మూడో విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను సోమవారం డీఆర్డీవో శ్రీధర్ ఆధ్వర్యంలో గన్నేరువరం రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో చేపట్టిన పనులు సక్రమంగా లేకపోవడంతో రూ.4,59,849లకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉపాధిహామీ పథకంలో గన్నేరువరం మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో రూ.5.47 కోట్ల విలువైన పనులు చేపట్టారు. చాకలివానిపల్లెలో రూ.11,761, చీమలకుంటపల్లెలో రూ.4,534, చొక్కారావుపల్లెలో రూ.8,033, గన్నేరువరంలో రూ.45,912, గోపాల్‌పూర్‌లో రూ.30,787, గుండ్లపల్లిలో రూ.2,886, గునుకులకొండాపూర్‌లో రూ.25,433, హన్మాజిపల్లెలో రూ.26,925, జంగపల్లిలో రూ.57,009, ఖాసీంపేటలో రూ.5,564, మాదాపూర్‌లో రూ.15,349, మైలారంలో రూ.40,787, పారువెల్లలో రూ.1,280, పీచుపల్లిలో రూ.40,592, సాంబయ్యపల్లెలో రూ.6,296, యాస్వాడలో రూ.5,042పై షోకాజ్ నోటీసులిచ్చామని డీఆర్డీవో తెలిపారు. రోడ్ల వెంట నాటిన మొక్కలు, గుంతల లెక్కలు, మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, కూలీల సంతకాలు సక్రమంగా లేకపోవడం వంటివి గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఏడీవీవో వెంకటరెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, సోషల్ ఆడిట్ సీవో శ్రీనివాస్, ఎస్ఆర్పీ సురేందర్‌బాబు, ఏపీవో స్వాతి, డీటీ కళావతి పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన


జమ్మికుంట: నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో డిమాండ్‌ల సాధన కోసం విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రోస్టర్ విధానంలో సీనియారిటీ, పదోన్నతి కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. నిరసనలో విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ నాయకులు జీ.రవి, బూక్యా రమేశ్ నాయక్, ఆదిబాబు, జూల రమేశ్, సురేశ్ ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని ఫ్యూజ్ ఆఫ్‌కాల్ కార్యాలయం ఎదుట తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగల జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని రూల్ ఆఫ్‌రిజర్వేషన్‌ను తొలిగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ నాయకులు మారపల్లి సంజీవరావు, లైన్‌మెన్ కనుకయ్య, మోహన్, భాస్కర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


చిగురుమామిడి: ఇందుర్తి-కోహెడ మధ్య మోయతుమ్మెద వాగు ఉధృతికి ధ్వంసమైన రోడ్డు


గంగాధర: ధ్వంసమైన కురిక్యాల-కొండన్నపల్లి రోడ్యాం


గంగాధర-లక్ష్మీదేవిపల్లి రోడ్యాంపై చెత్త తొలగింపు


రామడుగు: పాత బ్రిడ్జి వద్ద రాకపోకల నిలిపివేత


రామడుగు: షానగర్ ఎల్లమ్మ చెరువు కట్టకు గండి

## వాన-వరద

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో దంచికొట్టిన వానలకు చెరువు, కుంటలు మత్తడి దూకాయి. అక్కడక్కడ ఇళ్లు, కార్యాలయాలు, పంటలు నీటమునిగాయి, లోలెవల్ వంతెనలు ధ్వంసమయ్యాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వివిధ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిపివేశారు. పలు గ్రామాల్లో పాక్షికంగా కూలిన ఇళ్లను, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను, ధ్వంసమైన పంటలను అధికారులు పరిశీలించారు. వాగుల వద్ద ఉధృతి తగ్గే వరకు ప్రయాణం చేయొద్దని సూచించారు. కొన్ని గ్రామాల్లో చెరువు, కుంటలకు గండి పడినప్పటికీ ప్రమాదం లేదని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న వంతెనలపై నుండి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. రెండు వైపులా వాహనాలు వెళ్లకుండా దారులు మూసివేయించారు. పలు గ్రామాల మధ్య వాగులపై నిర్మించిన రోడ్యాంలు దెబ్బతిని ఇబ్బందికరంగా మారాయి. వంతెనలు, రోడ్యాంలపై నిలిచిన చెత్తాచెదారాన్ని తొలిగించారు. రోడ్యాంలకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను నాయకులు సందర్శించారు. అవసరమయ్యే చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.


మానకొండూర్‌రూరల్: ఈదులగట్టేపల్లి జీపీ కార్యాలయం ఎదుట వర్షపు నీరు


హుజూరాబాద్ పట్టణంలోని మామిడ్లవాడను పరిశీలిస్తున్న ప్రణవ్

## రైతుల వివరాలు పరిశీలన

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్, మాదాపూర్ గ్రామాల్లో రుణమాఫీ వర్తించని రైతులు వివరాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మీ సోమవారం పరిశీలించారు. డీఏవో మండలానికి వచ్చిన సందర్భంగా పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపుల యాజమానులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండల ఏవో కిరణ్మయి, ఏఈవో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నక్షత్ర దీక్ష విరమణ


ఇరుముడులతో మంత్రి పొన్నం, స్వాములు

హుస్నాబాద్: భద్రకాళీ సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి నక్షత్ర దీక్షను మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం విరమించారు. ఇరుముడితో ఇతర స్వాములు, కుటుంబ సభ్యులతో కాలినడకన కొత్తకొండ గుట్టపైకి చేరుకొని శివలింగాన్ని దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్‌పార్టీ హుజూరాబాద్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

**ముంపు సమస్యను పరిష్కరించండి**

సైదాపూర్: మండలంలోని దుద్దెనపల్లి ఎస్సీ కాలనీ ముంపు సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. మిడ్‌మానేర్ కుడి కాలువ కాలనీపక్క నుంచి తీయడంతో గుట్టల నుంచి వచ్చే వరద కాలనీలోకి చేరుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం మంత్రిని కలిసి సమస్య విన్నవించారు.

- **బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం**

రామడుగు: నూతన బ్రిడ్జి పనులు పూర్తి చేసి వాహనదారుల ఇక్కట్లు తొలగిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. మండల కేంద్రం సమీపంలో మోతె వాగుపైన ఉన్న పాత వంతెనను సోమవారం పరిశీలించారు. వంతెన నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడారు. పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కొత్త వంతెనపై నుంచి రాకపోకలకు అధికారులు మట్టి పనులు ప్రారంభించగా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

- **బోధన ఉపకరణాలు అందజేత**

జమ్మికుంట: పట్టణంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని విద్యార్థులకు జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి సొంతంగా బోధన ఉపకరణాలను కొనుగోలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి సమక్షంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు, నిర్వాహకుడు సుత్రపు బుచ్చిరాములుకు పరికరాలు అందజేశారు.

- **కుట్టుశిక్షణ కేంద్రాలు ప్రారంభం**

గంగాధర: మండలంలోని కాచిరెడ్డిపల్లి, ఒద్యారం

## సంక్షిప్త వార్తలు

గ్రామాల్లో ఫాతిమానగర్ అడోరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాలను సంస్థ నిర్వాహకులు సోమవారం ప్రారంభించారు. సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ ప్రీతమ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత మహిళలకు జీవనోపాధి కల్పించడానికి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని, అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

- **వైద్య శిబిరాలు**

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ డాక్టర్లు హిమబిందు, మహోన్నత ఆధ్వర్యంలో మండలంలోని కోరపల్లి గ్రామం, మున్సిపల్ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. కోరపల్లిలో 62, బాలుర హాస్టల్‌లో 52 మందికి పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపించారు. అనంతరం సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

ఇల్లందకుంట: మండలంలోని ఇల్లందకుంట పీహెచ్‌సీ పరిధి గడ్డివానిపల్లి గ్రామంలో డాక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో హన్మకొండ లక్ష్మీనరసింహ ఆసుపత్రి సహకారంతో జనవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గైనకాలజిస్టు తేజేశ్వరి వంది మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

- **ఓటరు జాబితాపై అవగాహన**

శంకరపట్నం: ఓటరు జాబితాపై కేశవపట్నం రైతు వేదికలో బూత్ లెవల్ అధికారులకు ఎంపీడీవో కృష్ణప్రసాద్ సోమవారం అవగాహన కల్పించారు. కొత్త వార్డు ఏర్పాటు, కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే వార్డులో వచ్చేలా తయారు చేయాలని సూచించారు. 6నఓటరు జాబితా ముసాయిదా, 7 నుంచి 13 వరకు అభ్యంతరాలు స్వీకరణ, 21న ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు.

- **హాస్టళ్లను సందర్శించిన వైద్యాధికారి**

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం బీసీ బాలికల, ఎస్సీ బాలుర హాస్టళ్లను ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి శ్రావణ్ సోమవారం సందర్శించారు. వంటగదులను పరిశీలించి ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వంట నిర్వాహకులకు సూచించారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

- **ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే జ్వరాలు**

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇంటింటా విష జ్వరాలు ప్రబలుతున్నాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు.

- **అధిక వర్షాలతో తెగుళ్లు సోకే ప్రమాదం**

చిగురుమామిడి: వర్షాలకు ఆయిల్‌పామ్ మొక్కలకు తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని చిగురుమామిడి మండల ఉద్యాన అధికారి బి. మంజువాణి తెలిపారు. మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో ఆయిల్‌పామ్ తోటను సోమవారం సందర్శించారు. అనంతరం బొల్లోనిపల్లె, నవాబుపేట్ గ్రామాల్లో కూరగాయల సాగును పరిశీలించారు.

- **ఇసుక వేలం**

జమ్మికుంట: మండలంలోని శంభునిపల్లి గ్రామ పంచాయతీ పరిధి పరిమళకాలనీలో అక్రమంగా డంపు చేసిన ఇసుకను అధికారులు స్వాధీనం చేసుకొని తహసీల్దార్ రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం వేలం పాట నిర్వహించారు.

- **డ్రంకెన్‌డ్రైవ్**

చిగురుమామిడి: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్సై బి. రాజేశ్ హెచ్చరించారు. సుందరగిరి-చిగురుమామిడి గ్రామాల మధ్య సోమవారం సాయంత్రం డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు.

- **సమస్యలపై స్పందించండి**

గంగాధర: గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని ఒద్యారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందజేశారు.

- **అప్రమత్తంగా ఉండాలి**

హుజూరాబాద్‌రూరల్: విధి నిర్వహణలో విద్యుత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని టీజీఎన్‌పీడీసీఎల్ డివిజన్ టెక్నికల్ ఇంజినీర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉద్యోగులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం అవగాహన కల్పించారు.

- **కళ్లకు గంతలతో నిరసన**

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పట్టా భూమిగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సామాజిక కార్యకర్త గుర్రం మహేంద్రనాథ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు ఎండీ అక్బర్‌పాషా తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరింది. సోమవారం కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. బీజేపీ నేత రమాదేవి దీక్షకు సంఘీభావం తెలిపారు.

## గన్నేరువరంలో తగ్గని వరద ఉధృతి


చెరువు వద్ద రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

గన్నేరువరం: గన్నేరువరం పెద్ద చెరువు అలుగు పారుతుండటంతో కరీంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. మండలంలోని గుండ్లపల్లి చెరువును అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ సోమవారం పరిశీలించారు. చెరువు శిఖంలో కరీంనగర్ డెయిరీ కేంద్రం నిర్మించారనే ఆరోపణల నేపథ్యంలో చెరువు రికార్డులను తనిఖీ చేశారు. చెరువు శిఖంకు సంబంధించి పూర్తి హద్దుల వివరాలు సమర్పించాలని మండల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఎంపీసీ నర్సింహచారి, ఆర్ఐ ఫాహిమొద్దీన్, సర్వేయర్ మురళి, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.